విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆసుపత్రులకు ఆదివారం సెలవా...

వేసి ఉన్న తాళాలు - వైద్యం కోసం ఎదురు చూపులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎప్పుడు ఏదో వార్తల లో నిలుస్తుంది కొందరు సిబ్బంది నిర్లక్ష్య ధోరణి తో వైద్యం అందిం చవలసిన ఆసుపత్రి వేసిన తాళాలతో దర్శనమిస్తున్నాయి గతంలో రాత్రిపూట చికిత్స అందటం లేదని విశాలాంధ్రలోపలు కథనాలు ప్రచురించడంతో మేల్కొన్న అధికారులు ఎట్టి పరిస్థితుల్లో వైద్యం అందేలా చూడాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు అయితే వారి ఆదేశాలు ఎంతకాలమో పనిచేయలేదు గతంలో రాత్రి పూట తెరుచుకొని వైద్యశాల ప్రస్తుతం పగటిపూట కూడా తాళాలు వేసిన తలుపులతో దర్శనమిస్తున్నాయంటే అధికారుల మాటపై సిబ్బంది కొన్న గౌరవం వృత్తి పట్ల తమకున్న అంకితభావం ప్రజల ఆరోగ్యంపై వారి నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది ఇది ఇలా ఉంటే ఇక్కడ పనిచేసేటువంటి ఒక వైద్య అధికారి ఏదో తెలియని కారణం చేత బదిలీపై వెళ్ళటంతో సిబ్బందిలో కొంత నిర్లక్ష్యధోరణి పెరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు అయితే సదర అధికారి బదిలీపై వెళ్లటం కొంతమందికి మాత్రం సంతోషాన్ని కలిగి స్తున్న ప్పటికి ఉన్న సిబ్బంది అయినా సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు

కరువు నివారణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి

----- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం -----

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గ్రామీణ పేదలు, రైతుల వలసలు ప్రభుత్వానికి కనపడడం లేదా ఉపాధి హామీ పనులు మొదలు పెట్టి వలసలుఆపండి అని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటరావు రాష్ట్ర ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో జరిగిన తిరుపతి నెల్లూరు జిల్లాల ఆఫీస్ బేరర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నారని , రైతులు పంటలు వేసి పంట చేతికి రాక వున్న మూగ పశువులను కాబేలాల కు తరలించిఅగమ్యగోచరంలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కరువు చర్యలు చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని, వ్యవసాయ కూలీలు, రైతులు వలసలు వెళుతున్నా, కరువు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టక పోవడం చాలా విడ్డురంగా ఉందనివారువిమర్శించారు నెల్లూరు జిల్లా కార్యదర్శి నందిపోగుల రమణయ్య అధ్యక్షతన ఆదివారం నెల్లూరు సిపిఐ ఆఫీస్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై నారాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకట్రావు మాట్లాడుతూ గ్రామీణ పేదలను వలసల నుండి నివారించడం లో ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందన్నారు. తక్షణమే కరువు పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలు ,పేదలు, రైతుల కుటుంబాలనుఆదుకోవడానికి కరువును అంచనా వేసి కరువు మండలాలు గా ప్రకటించి వ్యవసాయ కూలీల కుటుంబాలకు నెలకు 10000 కరువు పెన్షన్ తో పాటు నెల, నెల 35 కేజీల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులుఉచితంగాఇవ్వాలని,కరువు ఏర్పడిన జిల్లాల్లో విద్యా ర్థులు అన్ని రకాల ఫీజులు రద్దుచేయాలని వారు డిమాండ్చేశారు. రైతులు వేసిన పంటలక నుగు నంగా పంట నష్టంతో పాటు అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలని,తిరిగి కొత్త అప్పులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పశువులకు మేత నీరు అందించాలని వారు కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను అధిగమించేందుకు వలసలు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించాలని వ్యవసాయ కూలీలను,పేదలను, రైతులను ఆదుకోవాలని డిమా ండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన అనంతపూర్ లోరాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు.. ఈ సదస్సు కు ప్రధాన ఉపన్యాసకులుగా పార్లమెంట్లో సిపిఐ ఫ్లోర్ లీడర్ వినయ్ విశ్వం ఎంపీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, ఉమ్మడి రాష్ట్రములో కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి దాసరి శ్రీనివా సులు తదితరులు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కువ మంది హాజరై జయ ప్రదం చేయాలని వారు సమావేశంలో కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య మాట్లాడు తూ నెల్లూరు జిల్లాలో పేదలకు దక్కవలసిన ప్రభుత్వ భూములు రోజురోజుకు అన్యకాంతం అవుతున్నాయని ఆభూములను ప్రభుత్వంలో ఉండేటువంటి వారే ఆక్రమించి అక్రమంగా అనుభవి స్తున్నార న్నారు. ఎక్కడెక్కడ అయితే జిల్లాలో భూములు అన్యాక్రాంతం అయ్యా యో వాటిని వెలికి తీసి జిల్లా కలెక్టర్ ను రెవెన్యూ అధికారులను కలిసి వివరాలు సమర్పించి వారిపై చర్యలకు కోరుతామని తెలిపారు. ఈ సమావేశంలోతిరుపతివ్యవసాయకరం సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ నెల్లూరు జిల్లాఅధ్యక్షుడు దర్గాబాబు తదితరులు పాల్గొన్నారు

తాసిల్దార్ కార్యాలయంలో కుర్చీల ఆట

- నెలకు ఒక తాసిల్దారు బదిలీతో మండల ప్రజలకు అవస్థలు
- రాజకీయ ఆధిపత్యంలో నలిగిపోతున్న అధికారులు

విశాలాంధ్ర - వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో రాజకీయ ప్రభావం ఎక్కువగా ఉండే మండలం వరికుంటపాడు. ఈ మండల రాజకీయం నియోజ కవర్గంలోని ఎనిమిది మండలాల్లో ప్రభావం చూపుతుంది అనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మరి ముఖ్యంగా అధికారపక్షంలో ఉన్న వర్గ రాజకీయాలతో మండల అధికారులు నలిగిపోతున్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ఏ రోజు ఎక్కడికి బదిలీ అవుతారో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో ఉందని మండల ప్రజలు తెలిపారు. మండల అభివృద్ధిలో కీలకమైన రెవెన్యూ శాఖలో అయితే తాసిల్దారుల కుర్చీల ఆట కొనసాగుతూనే ఉంది. గడచిన రెండు నెలల కాలంలో ముగ్గురు తాసిల్దారులు బదిలీ అయ్యారు. గత నెలలో ఉదయగిరి తాసిల్దార్ జగదీష్ ఇక్కడికి బదిలీ అయ్యారు. కానీ ఆయన ఇంతవరకు జాయిన్ అవ్వలేదు. కనీసం నెల గడవకముందే ఏఎస్ పేట తాసిల్దార్ ఏవి రమణారావును వరికుంటపాడు తాసిల్దారుగా నియమించినట్లు మండల అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి మాత్రం ఎంతో దూర దృష్టితో ప్రజలకు పాలన సౌలభ్యం ఉండాలని సచివాల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చూస్తుంటే స్థానిక నాయకులు మాత్రం వారి వారి స్వలాభాల కొరకు, వాళ్ల వర్గ ఆధిపత్యం కొరకు అధికా రులను బదిలీ చేయిస్తూ మండల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఇట్లే అవగతం అవు తుంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాము కు కోపం అన్న చందంగా ఏ నాయకుడి మాట వినాలో ఎవరి మాట వినకూడదు కూడా తెలియక మండల అధికారులు నలిగిపోతున్నారు. బదిలీపై వచ్చిన తాసిల్దార్ 24 పంచాయతీలు కలిగిన పెద్ద మండలం గురించి తెలుసుకునేలోపే వారిపై బదిలీ వేటు వేస్తూ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుందని ప్రజలు అంటు న్నారు. తరచూ తాసిల్దార్ ల బదిలీల వల్ల రైతాంగ సమస్యలు ఆలస్యమై రైతులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు, పాస్ పుస్తకాలు,బ్యాంకు లోన్లకు కూడా రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు మండల రైతాంగం ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా నాయకులు సత్వర చర్యలు తీసుకొని ప్రజలకు నష్టం కలిగించే చర్యలు చేపట్టకుండా ఉండాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృపమ్మ కుటుంబానికి న్యాయంచేయాలి : ఆశ వర్కర్లు



విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు పిహెచ్సి వద్ద ఆదివారం ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో ఆశ వర్కర్లు మాట్లాడుతూ పని ఒత్తిడి వల్ల గుంటూరు జిల్లా తాడేపల్లిగూడెంలో కృపమ్మ అనే ఆశ వర్కర్ మృతి చెందిందని ఆమె కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పని భారం పెరగడం వల్లనే ఇలా జరిగిందని వివరించారు. ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని నిరసనకు దిగారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పని ఒత్తిడి ఇటు అటు తిరగడం వల్లనే కృపమ్మ మృతి చెందిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరణం ఆశా వర్కర్లకు రాకుండా చూడాలని కోరారు. ఆశా వర్కర్లకు పని భద్రత కల్పించాలని కోరారు. మెడికల్ ఆఫీసర్లు ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల జీతాలను పెంచాలని కోరారు. ఆశ వర్కర్లపై మెడికల్ ఆఫీసర్లు పెత్తనం చేస్తున్నారని, తమ పనిభారం తగ్గించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశా వర్కర్ కృప కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయా లని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్‌రెడ్డి రాజభోగాలు అనుభవిస్తున్నాడు

---- జగన్‌పై ధ్వజమెత్తిన కోటంరెడ్డి ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : నెల్లూరు టీడీపీ కార్యాలయం వద్ద కొనసా గుతున్న సత్యమేవ జయతే దీక్షలుచంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని తీవ్రంగా ఖండిస్తూ. మాజీ మంత్రి, నగర నియోజ కవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ సూచనల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద సత్యమేవ జయతే దీక్షలు కొనసాగు తున్నాయి. ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్య కర్తలు, మహిళా నాయకురాళ్లు, స్వచ్ఛంధంగా ప్రజలు పాల్గొని.బాబుతో నేనంటూ..మద్దతు తెలి పారు. చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీని వాసులురెడ్డి మాట్లాడు తూచంద్రబాబు అక్రమ అరెస్ట్ అని ప్రపంచమంతా గళమెత్తుతుంటే.ఆ వ్యక్తికి చీమ కుట్టినట్లు కూడా లేదనిఅతను మనిషి కాదు ఆంబోతని సీఎం జగన్మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్‌రెడ్డి ఏమోరాజభోగాలుఅనుభవిస్తున్నాడు బయట అనిఏ అవినీతి చేయని చంద్రబాబుజైల్లోబాధలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మున్సి పల్ చైర్మన్ తాళ్లపాక అనూరాధ మాట్లాడుతూ.ప్రజల మనిషి జైల్లో ఉండ డం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారనిఎవరూ ఆందోళన చెందవద్దని .మీరందరూ ధైర్యంగా ఉండి పోరాడాల్సిన సమయం వచ్చిందని లోకేష్, భువనేశ్వరిలు తనకు తెలియజేశారని చెప్పారు, ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సర్వేపల్లి ప్రజలు తరిమేసిన బుద్ధిరాలేదు :మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నాలుగు సార్లు సోమిరెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు తరిమేసిన ఆయన బుద్ధి మాత్రం మారడం లేదువచ్చే ఎన్నికల్లో కలెక్షన్ల కోసం సోమిరెడ్డి రకరకాల వేషాలు, పాట్లు ఆర్.బి కేలపై అవాస్తవ ప్రచారాలు 2024 ఎన్ని కల్లో జగన్ విజయం సాధించి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు .నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో మంత్రి కాకాణి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు ఆర్ బికేలపై ఎల్లో మీడియా అవాస్తవ ప్రచా రాలు చేస్తోంది అని మంత్రి అన్నారు.ఆర్బికే ల ద్వారా 4 లక్షల టన్నుల ధాన్యాన్ని బియ్యాన్ని సేకరించాం, 9 గంటల ఉచిత విద్యుత్తు తో పాటు పంటల బీమాను అమలు చేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారురాష్ట్రంలో 42 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల కోసం3,700 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు చంద్రబాబు చేసిన అవినీతి గురించి మాట్లాడకుండా అరెస్టు అక్రమమని టిడిపి నేతలు చెబుతున్నారు. చంద్రబాబు అవినీతికి పాల్పడటం లేదని కోర్టులకు చెప్పడం లేదు సెక్షన్ ల గురించే చెబుతున్నారు.లోకేష్ ఢిల్లీకి వెళ్లి వ్యవస్థలను మేనేజ్ చేయాలని ప్రయత్నాల్లో ఉన్నారు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆందోళనలకు పిలుపునిచ్చిన కార్యక్రమాలకు మాత్రం ప్రజలు రావడం లేదు.ప్రజల్లో చంద్రబాబుకు ఎంత పరపతి ఉందొ దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందిస్కిల్ కేసులో అవినీతి జరిగిందని ఇప్పటికే ఆదాయపన్ను శాఖ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్‌లు నిర్ధారిం చాయికానీ ఎల్లో మీడియా మాత్రంతప్పును కప్పిపుచ్చుకు నేందుకు తంటాలు పడుతోంది.ఒక వైపు చంద్రబాబుకు మద్దతుగా రాయడం...మరో వైపు ఏదో ఒక శాఖ పై విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. 2014 ఎన్నికల్లో రైతులకు పూర్తి రుణమాఫీ చేస్తానని చంద్రబాబుమోసం చేశారు. అప్పుడు. పచ్చ మీడియా కు రైతులు ఎందుకు గుర్తుకు రాలేదు. వ్యవసాయ శాఖ మంత్రిగా సోమిరెడ్డి ఉన్న రోజుల్లో రైతుల ప్రయోజనాలను కమిషన్ల కోసం తాకట్టు పెట్టారు. కమిషన్లు తెగమెక్కి కోట్లు సంపాదించిన సోమిరెడ్డి నేడు మాట్లాడటం విడ్డూరకరంగా ఉంది.సోమిరెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన చేశారు.మిల్లర్లతో సోమిరెడ్డి కుమ్మక్కు కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు మంత్రి కాకాని అన్నారు. సోమిరెడ్డి ఎప్పుడు కలెక్షన్లు లెక్క పెట్టుకోవడం తప్ప రైతుల ప్రయోజనాలను ఏ రోజు పట్టించుకోలేదుఎన్నికల సమ యంలో చందాలు దండుకోవడం వచ్చిన చందాలతో ఐదేళ్లు గడుపుకో వడం సోమిరెడ్డికి అలవాటుగా మారింది. వరుసగా నాలుగు సార్లు సోమిరెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఓడించిన బుద్ధి మాత్రం మారడం లేదువచ్చే ఎలక్షన్లో సోమిరెడ్డి కలెక్షన్లు పెంచుకునేందుకే రకరకాల వేషాలు, పాట్లు పడుతు న్నాడు. మంత్రి స్థాయిలో ఉన్న రోజాపై బండారు సత్యనారాయణ మూర్తి ద్వారా మాట్లాడించడం పద్ధతి కాదు అందుకే రోజాకు అందరూ మద్దతుతెలుపుతున్నారు మంత్రిగా ఉన్న వ్యక్తిపై స్థాయి దాటి మాట్లాడటం పై హక్కుఎవరు ఇచ్చారుమహిళా అని చూడ కుండా చేసిన వ్యాఖ్యలతో సభ్య సమాజం తలదించు కుంటోంది. 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ఘన విజయం సాధించి సీఎం కావడం ఖాయం అని మంత్రి కాకానిఅన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి

- మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై మాజీమంత్రి, నగర ఇంచార్జి పొంగూరు నారాయణ దృష్టి సారిం చారు. వేగంగా డివిజన్లలో పర్యటిస్తూ టీడీపీ శ్రేణుల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఆదివారం ఆయన 4,6 డివిజన్లలో పర్యటిం చగా స్థానిక డివిజన్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయి పార్టీకార్యాలయాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డితో కలిసి ఆయన ప్రారంభిం చారు. అనంతరం కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్ కార్యాచ రణపై చర్చించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. అధినేత విడుదల య్యేంత వరకు దీక్షలను కొనసాగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డితోపాటు నగర అధ్యక్షుడు మామిడాల మధు,అన్నపూర్ణ నారాయణ, మాల్యాద్రి టీడీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

కామాక్షితాయి సేవలు జిల్లా జడ్జి

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు డిస్ట్రిక్ సెక్షన్ జడ్జి ఎన్.సరస్వతి ఆదివారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావజ్జుల గిరికృష్ణ అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించి లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మల్లికార్జున స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి ఎస్ఐ వీర ప్రతాప్ పాల్గొన్నారు తదుపరి అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు.

పాస్టర్స్‌కు సన్మానం

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : పాస్టర్స్ డే సందర్భంగా నెల్లూరు మూలపేటలోని ది తెలుగు సెకండ్ బాప్టిస్ట్ చర్చి నందు ఆ సంఘ పాస్టర్స్ అయిన రెవరెండ్ శామ్యూల్ కిషోర్ దంపతులకు అలాగే బ్రాంచ్ సంఘ పాస్టర్ రెవరెండ్ మోసెస్ దంపతులకు ఆ సంఘ చైర్మన్ అయిన డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ అగ్గిరప్ప, జాయింట్ సెక్రటరీ స్వజని, కోశాధికారి సలోమి ఆధ్వర్యంలో పాస్టర్స్ దంపతులకు సన్మానం చేయడం జరిగింది.

పంచాయతీ పైప్ లైన్ లీకేజీ

---- రోజులు గడుస్తున్న పట్టించుకోని వైనం ----



విశాలాంధ్ర - వరికుంటపాడు : మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ పంచాయతీలో వెంకటేశ్వరపురం కాలనీ లో ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ సంబంధించిన పైప్ లైన్ లీక్ అవడంతో గత నెల రోజులుగా నీరు వృధాగా పోతుందని స్థానికులు తెలిపారు. రోజులు గడుస్తున్న లీక్ అవ్వడం తో పంచాయతీ అధికారులు ఉన్నారా లేదా అని స్థానిక గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్పందించాల్సిన పంచాయతీ అధికారులు గ్రామ పాలకులు ఏమైపోయారు అని పలువురు గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున వృధాగా పోతున్న నీరుతో పరిసరాలు మొత్తం నీటితో మురుగుగుంటగా తలపిస్తుంది. తద్వారా అక్కడ దోమలు ఉత్పన్నమై ఎటువంటి రోగాలు వస్తాయోనని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.నీళ్ల లీక్ అవ్వడం వలన కాలనీలోని కొంత మంది ప్రజలకు నీళ్లు అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.

నెల్లూరు రూరల్లో ఆదాల విజయంను అడ్డుకోలేరు : విజయడైరీ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలిపై విస్తృత ప్రచారం మనందరి బాధ్యత ం విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి.కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు రూరల్ క్లస్టర్-1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి ఆధ్వర్యంలో 6 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లకు సంబంధించి కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు తదితరులతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా వివరించాల్సిన బాధ్యతను తీసుకోవాలని సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు, కార్యకర్తలకు ఏలూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిగారు సూచించారు. ఈసమావేశంకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి రంగారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజ కవర్గంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రూరల్ ఇన్చార్జి అయిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా జరుగుతు న్నాయ న్నారు. అభివృద్ధికి మారుపేరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజ కవర్గం నుండిశాసనసభ్యులుగా తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు, గృహసారధులు, కన్వీనర్లు, వాలంటీర్లకురంగారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా ప్రజలకు చేరుతున్నాయంటే అది ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమైందని అందుకే ఆంధ్రకు జగనే కావాలని నియోజ కవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి ప్రత్యేక కార్యక్రమంకు పార్టీ శ్రేణులు హాజరై పూర్తిస్థాయిలో విజయ వంతం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి కార్పొరేటర్లు జాన నాగరాజు గౌడ్, పడిగినేటి రామ్మోహన్ యాదవ్, పేనేటి సుధాకర్, టి అశోక్ కుమార్, లేబూరు పరమేశ్వర రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, పాసిం శ్రీనివాస్, నెల్లూరు పవన్ కుమార్‌రెడ్డి,యేసు నాయుడు, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, పొట్లూరి జయవర్ధన్, వేలూరు శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, దారా వంశీ, పచ్చ రవి, వారాల లక్ష్మీనారాయణ, కొండేటి శివారెడ్డి, గున్నం చంద్రమౌళి, రామిరెడ్డి రామకృష్ణారెడ్డి, పాసిం తిరుపతి, ఓ మురళి రెడ్డి, వేలూరు శంకర్ రెడ్డి, వలీ, పటాన్ బాబు, తదితరుల తోపాటు క్లస్టర్ రెండు పరిధిలోని జెసిఎస్ కన్వీనర్లు, గృహ సారథులు,వారంటీలువైఎస్ఆర్సిపినాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.

రాఘవ మృతి వైసీపీకి తీరని లోటు

- సర్పంచ్ వీరమల్లు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామ సర్పంచ్ రాఘవ గత కొంతకాలంగా అనారోగ్యంతో (కిడ్నీ భాదతో) బాధపడుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. విష యం తెలుసుకున్న పలుకూరు సర్పంచ్ వీరమల్లు శ్రీను కలవళ్ల లోని రాఘవ స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవ తనకు మంచి మిత్రుడని, వైసీపీ పార్టీ పెట్టిన నాటి నుండి ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడని, ప్రజల సమస్యల పరిష్కారం విష యంలో అనేక మార్లు మేము చర్చించారని ఆయనన్నారు. రాఘవ మరణం వారి కుటుంబానికి ఎవరు తీర్చలేని బాధగా మిగిలిందని వారి కుటుంబానికి నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

భూహక్కు భూరక్ష పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: మండలంలోని పందిపాడు గ్రామంలో జరుగుతున్న భూ హక్కు భూ సర్వే కార్యక్రమాన్ని ఆత్మకూరు ఆర్డీవో ఎస్ కరుణకుమారి పరిశీలించారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రైతులకు ఎంత మేలు చేకూరుస్తుందన్నారు. పథకంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమము తనిఖీ చేసిన ఆర్డిఓ ఎస్ కరుణ కుమారి, సర్వే యర్లకు యూనియన్ అధికారులకు పలు సూచనలు చేశారు. నెల్లూరు ఏడి సర్వే హ నుమాన ప్రసాద్ , ఆత్మకూరు డిఐ శేషగిరిరావు , ఏఎస్పేట సర్వేర్ అజీజ్, పందిపాడు గ్రామ సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి , వీఆర్వో ఏం హజరత్ అయ్యా, విలేజ్ సర్వేయరు కిరణ్, శంకర్ ,సుబ్రమణి గ్రామ వాలంటీర్లు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

వికాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

-నమోదు కార్యక్రమంలో ఆర్కాట్ కుమార్ వెల్లడి



విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: అర్హులైన ప్రతి చేతి వృత్తదారులు విశ్వకర్మ వికాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విశ్వకర్మ కౌసల్య యోజన నెల్లూరు జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్ వెల్లడించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీబీనగర్ ప్రాంతంలో, విశ్వకర్మ వికాస్ యోజన పథకానికి ఆన్లైన్ ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ విశ్వకర్మ వికాస్ యోజన పథకం పొందేందుకు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా బలపడి అభివృద్ధి బాటలో వెళ్లాలని కోరారు. 18 రకాల చేతి వృత్తుదారుల కోసం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులు అయిన వాళ్లు నమోదు చేసుకొని ఆర్థిక అభివృద్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆ సేవా సంఘం అధ్యక్షులు నగర సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్య దర్శి పేట విజయ్ ఆచారి, కోశాధికారి కాకులూరు కృష్ణమూర్తి ఆచారి, నెల్లూరురూరల్మండలం అధ్యక్షులు వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌ను డాక్టర్ బిందు మీనన్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : డాక్టర్ బిందు మీనన్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అపోలో హాస్పిటల్ నెల్లూరు అక్టోబర్ 7న నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ యొక్క 63వ వార్షిక సమావేశంలో బెంగళూరులోని నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ యొక్క ప్రతిష్టాత్మకఫెలోషిప్‌నుఅందుకున్నారు.నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఇండియా), దాని ఎక్రోనిం, ద్వారా ప్రసిద్ధి చెందింది, ఇది జాతీయ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికి రాజ్యాంగేతర, చట్టబద్ధత లేని సలహా సంస్థ.ఎన్ఏఎంఎస్ యొక్క ఫెలోషిప్ ఆమె అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధన, ప్రచురణలు, కాన్ఫరెన్స్‌లలో ప్రదర్శన, సైంటిఫిక్ కమిటీలో పదవులు సమాజ సేవ కోసం ప్రొఫెసర్ బిందు మీనన్‌కు అందించబడింది.ప్రొఫెసర్ బిందు మీనన్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇతర ప్రముఖులు ప్రొఫెసర్. %ప్రా% సింగ్ బఘెల్ రాష్ట్ర-ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, భారత ప్రభుత్వం, డాక్టర్ జితేంద్ర సింగ్ రాష్ట్ర మంత్రి - సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం సంస్థ.ఎన్ఏఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ సరీన్ తదితరులుపాల్గొన్నారు.

'గండికోట"కు గ్లోబల్ టీచర్ ఎక్సలెన్సీ పురస్కార్

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, పర్యావరణ పరిరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొదించడానికి నిరంతరం శ్రమిస్తున్న బుచ్చి రెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్ ఆదివారం ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంలో గ్లోబల్ టీచర్ ఎక్సలెన్సీ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బోధనలో వినూతమైన విధానాలను అవలంబిస్తూ ఆటపాటల ద్వారా చక్కగా విద్యను అందించడంలో ప్రత్యేక గుర్తింపు సాధించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శ్యామ్యూల్ ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఈదా శామ్యూల్ రెడ్డి, ప్రకాశం జిల్లా రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ డి. జయ, రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ రాజశిఖామణి తదితరులు పాల్గొని ఆయనకు ఈ పురస్కారాన్ని అందించారు. పురస్కారం అందుకున్న గండికోటను ఎంఈఓలు ఎం. దిలీప్ కుమార్, పి. వి. రత్నం, ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

నా క్యారెక్టర్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోండి

----- టిడిపి నాయకులకు సవాలు ఇచ్చిన ఎమ్మెల్సీ తూమాటి -----

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ నాకేమీ బిక్ష పెట్టలేదని ఎన్టీ రామారావు పై ఉన్న అభిమానంతో టిడిపిలో పనిచేశానని, చంద్రబాబు నాయుడు విధి విధానాలు నచ్చక పార్టీ నుంచి బయటికి రావడం జరిగిందని మిడిమిడి జ్ఞానంతో తెలిసి తెలియక నోరు జారటం సరైనది కాదని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కందుకూరు టిడిపి నాయకులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. పట్టణంలోని కోవూరు రోడ్డు సాయి నగర్ లో ఉన్న తన స్వగృహంలో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరిపై బూతులు తిట్టడం నాకు అవసరం లేదని నాకు తెలిసింది నేను ఎమ్మెల్సీ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడడం జరిగిందే తప్ప మీలాగా ఒకరిపై బురద జల్లే ప్రయత్నాలు నేనెప్పటికీ చేయనని ఆయన ధ్వజమెత్తారు. కందుకూరులో ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానం తో విగ్రహం నిర్మించడం జరిగిందని దానిని నేనెప్పుడూ రాజకీయం చేయలేదని ఆయన అన్నారు. ఎలక్షన్ల సమయంలో నా నుండి 30 లక్షల రూపాయలు మీరు తీసుకుని వాటిని ఎలా ఖర్చు చేశారు అందరికీ తెలుసు అని నేను నోరు విప్పితే మీ జాతకాలు బయటపడతాయని దివి శివరాంను సూటిగా ప్రశ్నించారు. మీరు కూడా కాంగ్రెస్ నుండి టిడిపి కి వచ్చిన వాళ్లే అది మర్చిపోయి నీకు నచ్చినట్లు ఇతరులపై మాట్లాడటం సరికాదని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు గురించి మొదటి సమావేశంలోనే మోడీతో జగన్ సహకారంతో అర్జీని ఇచ్చానని, మీ ప్రభుత్వంలో కనీసం రామాయపట్నం పోర్టు గురించి మీరు పట్టించుకున్న దాఖలాలే లేవని ఆయన విమర్శించారు. వయస్సు అయిపోయి మతిస్థిమితం లేకుండా చులకన భావంతో మాట్లాడటం దివి శివరాంకు సరికాదని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు గురించి నిజాలు చెబితే నాలుగు కోస్తా అనటం మీ పెద్దరికానికి సరికాదని మీ బెదిరింపులకు నేను భయపడేది లేదని నాలుక కోపించుకోవటానికి నేను రెడీ అని టిడిపి నాయకులకు సవాలు విసిరారు. మీకు ఉన్న 30 ఏళ్ల రాజకీయ అనుభవంలో మీరు చేసింది ఏమీ లేదని రెండు సంవత్సరాల కాలంలోనే కందుకూరు నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేసి విజయం సాధించానని ఆయన అన్నారు. నా క్యారెక్టర్ పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే మీ కార్యకర్తలే మీకు సమాధానం చెబుతారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న నాకు ఎవరో రాస్తే చదివే అంత అవసరం లేదని ఆయన అన్నారు. నా స్థాయి నాకుంది మీ స్థాయి తగ్గించుకొని మాట్లాడటం సరికాదని టిడిపి నాయకులపై విరుచుకుపడ్డాడు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కంటి చూపు పై ప్రభావం చూపుతున్న మధుమేహం

- డాక్టర్ సింధు రవీందర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ ఆధునిక ప్రపంచంలో ,జీవనశైలి లో మార్పులు,పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు వలన మధుమేహం వ్యాధి వేగంగా విస్తరిస్తుంది .డయాబెటిస్ వ్యాధి నియంత్రణలో ఉనంతవరకు ఎటువంటి సమస్య ఉండదు ,ఎక్కువ కాలం డయాబెటిస్ తో బాధపడే వారి లో గ్లూకోస్ లెవెల్స్ నియంత్రణ లో లేకపోతే శరీరంలో అనేక మార్పులు దారి తీస్తుంది .ముఖ్యంగా కళ్ళు ,కిడ్నీలు ,నరాలు ,గుండె పై తీవ్ర ప్రభావం చూపుతుంది .మధుమేహం అంధత్వానికి దారితీసే అత్యంత సాధారణ దైహిక రుగ్మత. ప్రపంచ అంధులలో 20% మంది భారత దేశంలో ఉన్నారు .అంధత్వానికి మధుమేహం 2వ అత్యంత సాధారణ కారణం. మధుమేహం కంటిలో అన్ని భాగాల మీద ప్రభావం చూపుతుంది .కంటి కండరాలు, కార్నియా,లెన్స్, రెటీనా,కంటి నాడి, విట్రస్, సజల హాస్యం, కన్నీళ్లు, కనురెప్పలు, కంఠకలక, విద్యార్థులు వక్రీభవన శక్తి కూడా మారుతుంది. అని డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు మధుమేహంలోటైప్1, టైప్ 2రెండు ప్రధాన రకాలు ఉన్నాయి. మధుమేహం ఉన్న 15 మందిలో ఒకరికి డయాబెటిస్ మక్యూలర్ ఎడెమా అభివృద్ధి చెందుతుంది. మధుమేహం ఉన్న 15 సంవత్సరాల తర్వాత,టైప్ 1 డయాబెటిస్ వారిలో 98% టైప్ 2 డయాబెటిస్ వారి లో 78% వరకు రెటీనాకు కొంత మేరకు నష్టం కలిగి ఉంటుంది.అనియంత్రిత చక్కెరలు దీర్ఘకాలిక మధుమేహం ప్రభావం కంటిలోని దాదాపు అన్ని కీలక భాగాలపై ప్రభావం చూపుతుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం వలన మధుమేహం డయాబెటిక్ రెటినోపతి యొక్క సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. డియాబెటిక్ రెటినోపతి తర్వాత కేటరాక్ట్ ,గ్లూకోమా సాధారణంగా వచ్చే వ్యాధులు .ఇవి చిన్న వయసులోనే వచ్చే ప్రమాదం వుంది సుగర్స్ కంట్రోలేసుకోకుంటే .చక్కర స్థాయిలను ఖచ్చితంగా నియంత్రించడం వల్ల నష్టం యొక్క తీవ్రత తగ్గుతుంది. కాబట్టి ముఖ్యంగా మంచి హెచ్‌బిఎ 1 సి స్థాయిలతో మధుమేహ వ్యాధిగ్రస్తులు కంటి సమస్యలను ఆలస్యం చేయవచ్చు. కళ్లను మంచిగా చూసుకోండి మధుమేహ నియంత్రణ తో ఆరోగ్యకరమైన జీవనశైలితో జీవనం సాగించాలని రవీందర్ రెడ్డి అన్నారు

డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు టీ. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 9 నుండి 13 వరకు బి ఏ, బి ఎస్సీ, బీ కాం. కోర్సులో స్పాట్ అడ్మిషన్లు ఆన్లైన్లో జరుగుతాయని ప్రిన్సిపాల్, డాక్టర్ యం రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరబోయే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని కోరారు. బి ఏ పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, స్పెషల్ ఇంగ్లీష్, బి ఎస్సీ మ్యాథ్స్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ, బీ కాం కంప్యూటర్ మేజర్ కోర్సుల్లో ఖాళీలు కలవని పేర్కొన్నారు.

పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - కావలి : బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ, జిల్లా శాఖల పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వారి గళాన్ని ప్రభుత్వానికి గట్టిగా తెలి యజేసే కార్యక్రమంలో భాగంగా జిపిఎస్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మయ్య మాట్లాడుతూ ఒక ఉద్యోగికి జీవిత భద్రత పెన్షన్ కాబట్టి కచ్చితంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా సిపిఎస్ కన్వీనర్ మణి సుబ్బు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఓపిఎస్ సాధించేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేశారు. డివిజనల్ నాయకులు జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం సిపిఎస్ ను రద్దు చేయకుండా ప్రత్యామ్నాయంగా జిపిఎస్ ను తీసుకురావడం చాలా దారుణమని, ఓపిఎస్ వచ్చేవరకు బిటిఏ పోరా డుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.రాములు, ఏ సురేష్ బాబు, ఎద్దు బ్రహ్మయ్య, పి శివరా మయ్య, పి శివకృష్ణ, సిహెచ్ శ్రీనివాసులు, చక్కా రవి, ఎస్.కె సందానీ, పి రామకృష్ణ, సూరి, రవికు మార్, పి రవి, ఏ కిషోర్ ఎస్ తిరుపతయ్య, గాలంకి మాల్యాద్రి, ఇమ్మానుయేల్, బి మురళి, పి మురజ్, పి రమణయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ వాస్తవ్యులు అడ్వకేట్ ధూళిపాళ్ల రామకృష్ణకి వైద్య చికిత్స నిమిత్తం రూ.23,00,000/- (ఇరవై మూడు లక్షల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు శ్రీ తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. ఈ విషయమై, లబ్ధిదారుడు ధూళిపాళ్ల రామకృష్ణ తూమాటి మాధవరావుని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి లేదు.... అంతా దోచుకోవడమే

ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా

మరో ఛాన్స్ ఇస్తే, మనకు మిగిలేది గోచీ మాత్రమే : ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజు కొనసాగాయి. నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, పలువురు నేతలు, కార్యకర్తలు ఆదివారం దీక్షలో కూర్చున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తాడని జగన్‌కు అధికారం అప్పగిస్తే, రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని అన్నారు. కొత్త కంపెనీలను తీసుకురాకపోగా, ఉన్న కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొడుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్యపు పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా, వారు రోడ్డెక్కినప్పుడు మాత్రం అరెస్టులు, కేసులతో అణగదొక్కుతున్నారని విమర్శించారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో అరాచకం తప్ప అభివృద్ధి లేదని, అసలు ఇలాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి అవసరమా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. లోకేష్ యువగళం పాదయాత్ర దెబ్బకు వైసీపీ నేతల్లో వణుకు పుట్టిందని, అందుకే యాత్రను అడ్డుకోవడానికి అరెస్టుల డ్రామా మొదలుపెట్టారని నాగేశ్వరరావు తెలిపారు. ఎంపీ సీట్లన్నీ గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానని ఎన్నికలకు ముందు జగన్ ప్రగల్భాలు పలికి, ఆతర్వాత కాళ్లు పట్టుకుంటున్నాడని అన్నారు. 18 గంటలు రాష్ట్రం కోసం పనిచేసే చంద్రబాబు కావాలో, తాడేపల్లి ప్యాలెస్ గడప దాటని సైకో పాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టినా చంద్రబాబు గురించి రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని, మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారని నాగేశ్వరరావు చెప్పారు. ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని నాగేశ్వరరావు సూచించారు.

వైభవంగా బంగారు చంద్రవంక అలంకరణ ఉత్సవం

----- దర్గా గుమ్మటంపై చంద్రవంక -----

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: శ్రీ హజ్రత్ వారి ఉరుసు గంధ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం చంద్రవంక అలంకరణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. వక్ బోర్డ్ సీఈవో హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా పీఠాధిపతి ఎస్.జి.ఎస్ హఫీజ్‌పాషా, ఉప పీఠాధిపతి జునే ద్ పాషా ఆధ్వర్యంలో స్థానిక మహాల్‌లో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. ప్రత్యేకంగా అలం కరించి ఊరేగిం పుగా దర్గాకు తీసుకువెళ్లారు. దర్గా పై ఉన్న గుమ్మటం పై దొరసనమ్మ అమ్మవారి బంగారు చంద్రవంకను సుగంధ ద్రవ్యాలతో శుద్ధిచేశారు. అనంతరం పూల చద్ద ర్లను అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం భక్తులకు తీర్థం అందజేశారు. ఈకార్యక్రమంలో దర్గా ఉపపీఠాధిపతిజునేద్‌పాషా,ముస్లింపెద్దలు,సిబ్బంది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలు పంచడంలో ఆంధ్రాకు అన్యాయం: పోలంరెడ్డి దినేష్ రెడ్డి

---- బ్రిజేష్ కుమార్ కమిటీతో నెల్లూరు తాగు పారిశ్రామిక నీటికి గండం ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : బావితరాలకు అన్యాయం జరుగుతుంటే కృష్ణా జలాలు తెలంగాణకు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి ప్రతీ అడుగు ప్రజలకోసం 32వ రోజుఆదివారం కోవూరుతూ ర్పు అరుందతి యవాడ,నందలగుంట,పెళ్లకూరు కాలనీ లో నిర్వహించిన. కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూకృష్ణా జలాల పంపిణీ లో బచావత్ ట్రిబ్యునల్ పక్కన పెట్టీ బ్రిజేష్ కుమార్ కమిటీ ట్రిబ్యునల్ అమలులోకి తెచ్చి ఆంధ్రా ప్రాంతానికి న్యాయం చేశారని దాదాపుగా 300 టిఎంసిల నీటిని తెలంగాణకు దారాదత్తం చేసి భావితరాలకు తీరని అన్యాయం చేశారు అని తెలి పారు.కేంద్రం కృష్ణా జలాల పంపిణీపై గెజిట్ విడుదల చేసినప్పటికీ మన ముఖ్యమంత్రి మాట్లాడక పోవడం తీరిగ్గా సుప్రీం కోర్టులో కేసులు వేద్దాం అని చెప్పడం ఆంధ్రప్రదేశ్ నీటి అవసరాల మీద ఈ అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉన్న అవగాహనను తెలియచేస్తోంది అని తెలిపారు.శ్రీశైలం నుండి త్రాగు పారిశ్రామిక అవసరాల కోసం నెల్లూరు జిల్లా కృష్ణా జలాల మీద ఆధారపడి ఉందని నేడు ఈ పంపిణీ విధానం వలన నెల్లూరు జిల్లా నష్ట పోతుంటే ఇక్కడ ఉన్న మంత్రులు అధికార పార్టీ శాసన సభ్యులు ఏమి చేస్తున్నారో అర్థం కాలేదు అని ఆవేదన వ్యక్తంచేశారు.అదే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇటు వంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదు అని తెలిపారు కనీసం ఆయన్ని అరెస్ట్ చేయకుండా ఉండి ఉన్న కృష్ణా జలాలు కోసం తన గళం విప్పి పోరాటం చేసి ఉండేవారు అని తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు మీద అవగాహన కలిగి బావుష్యత్తు అవసరాల కోసం ఏమి చేయాలో తెలుసుకుని ముందుగా అడుగులు వేయడమే అసలైన నాయకత్వ లక్షణాలు అని అవి ఈరాష్ట్రంలో చంద్రబాబు మాత్రమే చేయగలరు అని అందుకే తిరిగి చంద్ర బాబు నాయుదుని ముఖ్యమంత్రి చేసుకునే వరకు ప్రతీ ఆంధ్రుడు బాధ్యతగా ఉండాలి అని పిలుపునిచ్చారు.

జెమ్స్ పాఠశాలలో విజన్ స్ప్రింగ్‌చే ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు పట్టణంలోని జెమ్స్ పాఠశాలలో ఆదివారం విజన్ స్ప్రింగ్ వారి అ ద్వార్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని జెమ్స్ పాఠశాల కర స్పాం డెంట్ బులగా కుల మునీంద్రారెడ్డి తెలియజేసారు.ఈ సందర్భంగా మునీంద్రరెడ్డి మాట్లా డుతు స్థానిక జెమ్స్ స్కూల్ రాపూరు నందు విజన్ స్ప్రింగ్ వారి ఆధ్వర్యంలోఆదివారం ఉచి త కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలందరూ హాజరయ్యరని, కంటి పరీక్షలు చేయించుకుని, కంటి అద్దాలు తీసుకోవడం జరిగిందని తెలియజెసారు.ఈ కార్యక్రమములో జెమ్స్ పాఠ శాల కరస్పాం డెంట్ బి.మునీంద్రా రెడ్డి, ప్రధానోపా ధ్యాయులు ఆబిద్ మరియు ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు మరియు విజన్ స్ప్రింగ్ డా క్టర్స్ జలీల్,మొహమ్మద్ సయాన్,జబీన మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని, సేవా భారతి సభ్యులు చింతాల కృష్ణ పేర్కొన్నారు. రానా ప్రతాప్ సెంటర్ నిర్వాహకులచే స్థానిక శ్రీకృష్ణదేవరాయ సెంటర్ కోటమిట్టలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 50 మంది రోజులు వైద్య శిబిరంలో సేవలు పొందినట్లు తెలిపారు. కోటమిట్ట, కామాటి వీధి, ఆనం వెంకట రెడ్డి నగర్, మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సెంటర్ తదితర ప్రాంతాల నుంచి వైద్య సేవలు పొందేందుకు రోగులు విచ్చేసారని తెలిపారు. జై భారత ఆస్పిటల్ వైద్యులు, వైద్య శిబిరంలో రోగులను పర్యవేక్షించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు. సేవా భారతి సభ్యులు కనగ లూరు స్వామి మాట్లాడుతూ సుమారు గత ఏడు సంవత్సరాల నుంచి రోగులకు శిబిరం ద్వారా సేవలంది స్తున్నామని తెలిపారు. ప్రతి వారం ఆదివారం రోజున ఉదయం నుంచి రోగులను వైద్యులు పర్యవేక్షణలో, ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి వారం అధిక సంఖ్యలో వృద్ధులు శిబిరానికి విచ్చేసి, వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి సభ్యులు చింతాల కృష్ణ, చిత్తూరు శివశంకర్, ఎన్.కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు శిబిరంపై మెరుపు దాడి: ఎస్సై

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు మండలం పాలురు గ్రామ పరిధిలో మామిడి తోపులో కోడి పందాల కోడి పందాలు ఆటపై దాడి, చేసి నగదు 58750 /- రూపాయల మోటార్ సైకిళ్ళు 20. కోళు 5. 12 మంది నిర్వాహకులును రూలర్ ఎస్సై తిరుపతయ్య, స్వాధీన పరుచుకున్నట్టు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - మర్రిపాడు: మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై అచ్చమాంబ దేవాలయం సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కడప నుండి నెల్లూరు వెళ్తున్న కారు బైక్ పై ప్రయాణిస్తున్న మర్రిపాడుకి చెందిన నాయబ్ రసూల్ ను వెనక నుండి ఢీకొ ట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందారు. మృతదే హాన్ని శివపరీక్ష నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్‌కు నివాళులు అర్పించిన కావ్య

విశాలాంధ్ర - కావలి : పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లె ఉదయ్ భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం కచ్చేరి మిట్టలోని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వైద్య సేవలు ఎంతో అభినందనీయం

- డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు

విశాలాంధ్ర - కావలి : ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వైద్య సేవలు ఎంతో అభినందనీయమని ప్రముఖ వైద్యుడు డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు తెలిపారు. పట్టణంలోని మాలినీదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కావలి డివిజన్ సభ్యులకు ఆదివారం హాస్పిటల్ సమావేశ మందిరంలో డివిజన్ అధ్యక్షులు పివి రమణయ్య అధ్యక్షతన నూతన వైద్య విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ వైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు అన్నివేళలా అందు బాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. తక్కువ సమయంలో ప్రారంభించిన మాలినీదేవి మల్టీస్పెషాల్టి హాస్పిటల్ నందు అత్యాధునిక వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఎవరైనా దీర్ఘకాలంగా బాధపడుతున్నటువంటి రోగులకు ఈ హాస్పిటల్ నందు అత్యాధునిక వైద్య సదుపా యాలతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బత్తిన నరేంద్రబాబు, డాక్టర్ గొట్టిపాటి మాలినిదేవి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, వారి సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ నరేంద్ర బాబు, డాక్టర్ మాలిని దేవి మాట్లాడుతూ లేపరోస్కోపీ వైద్య విధానం ద్వారా పేషెంట్ కు కోత, కుట్లు, రక్తస్రావం లేని, హాస్పిటల్లో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం లేని, అత్యాధునిక శాస్త్ర చికిత్స అని, ఈ సర్జరీ ద్వారా పేషంటు తక్కువ సమయంలో కోలుకొని, తన దైనందిన కార్యక్రమాల్లో పాల్గొన వచ్చని, ఇటు వంటి అత్యాధునిక పరికరం మా హాస్పిటల్ లో అందుబాటులో ఉందని తెలిపారు. డివిజన్ న్యాయ సలహాదారు పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న పి.హెచ్.పిలు ప్రథమ చికిత్స అందిస్తూ అత్యవసరమైనటువంటి కేసులను దగ్గర్లోని స్పెషాలిటీ హాస్పిటల్ కు రిఫర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, డివిజన్ గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, డివిజన్ గౌరవ సలహాదారు ఎం మాల కొండారెడ్డి, డివిజన్ నాయకులు చలపతిరావు, జిలాని బాషా, 80 మంది సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం పట్టణంలోని గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ లో ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి పట్టణ ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. ఎన్. ప్రభాకర్ నాయుడు, వారి కుమారుడు డాక్టర్ ఎన్. శివకు మార్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రభాకర్ నాయుడు చేతులమీదుగా దివ్యాంగులు, వృద్ధులకు చీరలు, పంచలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనవిజ్ఞాన వేదిక కోశాధికారి టి. సుబ్బరామ శర్మ, కొండాపురం మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రమణయ్య, జాగో' సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జమీర్, ట్రస్ట్ సభ్యులు చెరుకూరి ప్రభాకర్ రావు, అమిరిశెట్టి. హజరత్తయ్య, పీవిఎన్ సుధాకర్ రావు, అలహరి. రామారావు, దివ్యాంగులు వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

సైకోను త్వరగా ఇంటికి పంపుదాం

- దీక్షలో వెల్లడించిన టీడీపీ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలు సైకోని ఇంటికి పంపిస్తారని, తెలుగు దేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించడం ఖాయమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మాలే పాటి సుబ్బానాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆది వారం కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో రిలే నిరాహార దీక్షలు ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. దీక్షలో పాల్గొన్న వారంతా "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలే పాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబునాయుడును 30 రోజులుగా జైలులో ఉంచారని, కనీసం ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కావలి నియోజకవర్గంలో 22,198 ఓటర్లని తొలగించారని, ఓటర్లను తొలగించే హక్కు వైసిపి నాయకులకు ఎవరు ఇచ్చారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలో అక్రమంగా జరుగుతున్న కార్యక్రమాలను కావలి నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఓట్ల జాబితాలో తమ ఓటు ఉందో లేదో పరిశీలించుకోవాలని కోరారు.

ఎస్టీలను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి

విశాలాంధ్ర - కావలి : ఎస్టీలను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కావలి పట్టణంలోని 16వ వార్డు బాలకృష్ణ రెడ్డి నగర్ లో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఉంటామని తెలిపారు. బాలకృష్ణ రెడ్డి నగర్ లో ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదని బాల కృష్ణారెడ్డి నగర్ లో డ్రైనేజీలు రోడ్లు లేక ఎక్కడి మురికి నీరు అక్కడ ఉండటంతో విష జ్వరాలతో ఎంతోమంది హాస్పిటల్ పాలవుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు బాలకృష్ణ రెడ్డి నగర్లో అభివృద్ధికి చొరవ చూపాలని కోరారు. బాలకృష్ణ రెడ్డి నగర్ గిరిజన కాలనీని పట్టించుకోని ఎడల ప్రతినిత్యం గిరిజనుల కోసం పోరాటం చేస్తామని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు జ్యోతి బాబురావు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మొగిలి శ్రీనివాసులు, కావలి మండల అధ్యక్షులు మొగిలి రత్తయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి విజయకుమార్, కావలి టౌన్ సెక్రెటరీ మొగిలి సుబ్రమణ్యం, మొగిలి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయ భాస్కర్‌కు పలువురు నివాళి

విశాలాంధ్ర - కావలి : మాజీ మున్సిపల్ చైర్మన్, గుంటూరు జిజిహెచ్ హాస్పిటల్ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ మల్లె ఉదయ భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు ప్రముఖులు ఆదివారం ఆయనకు నివాళులు అర్పించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, శ్రీశైలం దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనుమర్లపూడి నారాయణ, మాజీ కౌన్సిలర్స్ కలికి శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, గుడ్లూరు మాల్యాద్రి, కుందుర్తి కామయ్య, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, టీడీపీ, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన కు ఘనంగా నివాళులు అర్పించారు. కందుకూరు వైసీపీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వారి కుటుంబానికి ఫోన్ చేసి తమ సానుభూతిని తెలిపారు.

విద్యుత్‌చార్జీల పెంపుదలను నిరసిస్తూ జరిగేపోరాటం జయప్రదంచేయాలి

----- సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి -----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ. ఈనెల తొమ్మిది నుండి వారం రోజులపాటు జరిగే నిరసన కార్యక్రమాల ను జయప్రదం చేయాలని సి.పి.ఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయిపిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం సంతపేట సి.పి.ఐ నగర కార్యాలయం నందు సి.పి.ఐ నగరసమితి సమావేశం జరిగింది . ఈ సందర్భంగా నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ , రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ఆధ్వర్యములో ఈ నెల 9 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు కరెంటు ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయుటకు కార్యక్రమాల రూపకల్పనకు సి.పి.ఐ నగర సమితి సమా వేశం అయ్యిందని తెలిపారు. రోజురోజుకి ప్రజలను దోపిడీ చేసే విధానం రూపాంతరం చెందుతున్నదని , వరల్డ్ బ్యాంకు దగ్గర అప్పు తీసుకుని , దాన్ని చెల్లించడం కొరకు ప్రజల మీద భారం మోపుతున్నదని , రైతుల వాడే విద్యుత్ కు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం , యూజర్ ఛార్జీలు , సర్ ఛార్జీలు వేయడం లాంటి చర్యలతో ప్రజల నెత్తిన భారాలు మోపుతున్నారని అన్నారు.విద్యుత్ రంగ సంస్కరణలతో విద్యుత్ వినియోగం భారం నానాటికి పెరిగిపోతోంది. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో నష్టాలను జనం నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరో భారాన్ని మోపాయి.దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం నాల్గవ సారి కూడా కొత్త భారం మోపింది. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ట్రూఅప్ విధానాన్ని మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి లేకుండానే డిస్కమ్‌లు నేరుగా వినియోగదారులపై భారాలు మోపొచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపడంతో ఛార్జీల వసూళ్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగానే ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున కొత్త భారాన్ని వినియోగదారులపై డిస్కమ్‌లు వసూలు చేస్తున్నాయి. కొత్తగా కలిసిన ఛార్జీలతో మే నెలలో వినియోగదారులకు అధిక బిల్లులు వచ్చాయి. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రజలపై రెండుసార్లు రూ.5,983 కోట్ల భారం మోపాయి. ట్రూ అప్ పేరుతో రూ.2,900 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రూ.3,083 కోట్లను వసూలు చేస్తున్నారు. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన ఇంధన సర్దుబాటు ఛార్జీలతో నెలకు రూ.280 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3 వేలకోట్ల భారం ప్రజలపై పడనుంది. దీంతో వినియో గదారుడు నెలనెల వాడిన విద్యుత్‌తో పాటు ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలకు 15 శాతం అద నంగా చెల్లించాల్సి వస్తోంది.ఓ వినియోగదారుడు నెలకు 489 యూనిట్ల విద్యుత్ వాడితే ఎలక్ట్రిసిటీ స్లాబుల ప్రకారం వినియోగదారునికి బిల్లు రూ.3416 అవుతుంది. దీనికి ఫిక్స్‌డ్, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్‌ఛార్జీలు కలిపితే రూ.3575 అవుతుంది. ఈ బిల్లుకు ట్రూఅప్ రూ.55.70, పాత ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.79.20, కొత్త ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.213.60 కలుపుకుని రూ.3924 బిల్లు వచ్చింది.రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. సెప్టెంబర్ నెలలో రాష్ట్రంలో సుమారు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. సెప్టెంబర్ నెలలో వాడిన విద్యుత్‌కుఅదనంగా యూనిట్‌కు40 పైసలు చొప్పున డిస్కమ్‌లు వసూలు చేయడంతో సుమారు రూ.280 కోట్ల భారం పడనుంది. ఇప్పటికే 100 యూనిట్లకు ఎపిఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.43, ఇపిడిసిఎల్ వినియోగదారులు రూ.26, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.42 చొప్పున చెల్లిస్తున్నారు. ఇప్పుడు కొత్త ఛార్జీలతో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు 100 యూనిట్లకు రూ.83, ఇపిడిసిఎల్ పరిధిలో వినియోగదారులు రూ.66, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.82 చొప్పున చెల్లించాలి. ఈ విధంగా ప్రజలను దోపిడీ చేస్తున్నారని దీనిమీద వారంపాటు సి.పి.ఐ ఆధ్వర్యములో జరగబోయే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని నగర ప్రజలకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం లో సి.పి.ఐ నగర నాయకులు వాటంబేటి నాగేంద్ర , కె.స్టాలిన్ , షేక్.ముక్తి యార్ , వి.ప్రత్యూష్ , కైలాస్ సతీష్ , గిండి శివకుమార్ , సుబ్రమణ్యం తదితరు.లు పాల్గొన్నారు.